# GN - 13

## సంగ్రహణాత్మక మదింపు - 1 - 2022 - 2023

## ప్రథమ భాష - తెలుగు

### పార్టు - ఎ & బి

తరగతి : 8 ] (గరిష్ఠ మార్కులు : 80) [ సమయం : 3.15 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ, బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ – ఎ తో పాటు పార్ట్ – బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి గం॥2.30 ని॥ల సమయం ఉంటుంది.
4. పార్ట్–ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్–బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు – ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

మార్కులు : 60 ] పార్ట్ - ఎ [ సమయం : 2 గం॥లు

**I. అవగాహన – ప్రతిస్పందన : (24 మార్కులు)**

అ) 1. ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. 1 × 8 = 8

దానము జేయనేరని ..............................

..................................................

........GSRINFO-www.gsrmaths.in..

.......................... య భోజ్యములౌట భాస్కరా !

(లేదా)

కనక విశాలచేల ..............................

..................................................

..................................................

.......................... దాశరథీ కరుణాపయోనిధీ !

ఆ) ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4

అదే ఊరిలో చంద్రమ్మ, రోశయ్య కుటుంబం ఉంది. వారికి ఐదుగురు సంతానం. వారి పెద్ద కొడుకు వీర. వీర వాళ్లమ్మతో మాట్లాడుతూ, "నేను రేపు సైన్యంలో చేరిపోతానమ్మా!

[ Turn Over

మంచి జీతాలిస్తారట". అని ఉత్సాహంగా చెప్పాడు. చంద్రమ్మ కళ్లలో ఎంతో వెలుగు "నిజమేనట్రా" అంది. "నిజంగానే ! అమ్మా ఇప్పుడే అధికారి దగ్గరకు పోయి మాట్లాడొచ్చాను కూడా" ఆ వివరాలన్నీ చెప్పాడు. "రేపు చాలామందిని సైన్యంలోకి తీసుకుంటారట. నేను ఎన్నికవుతానన్నాడు అధికారి. సైన్యంలో చేరితే జీతం వస్తుంది ఇక్కడికి పంపిస్తాను. ఇంటిల్లిపాదీ తినొచ్చు. నాన్నగారికి ఆసరా లభిస్తుంది. వీటన్నిటికంటే మన దేశానికి సేవ చేసే అవకాశం వస్తుంది కదమ్మా !" సంతోషంతో వీర ఈ మాటలన్నీ చెబుతుంటే చంద్రమ్మ మనస్సు ఆనందంలో మునిగిపోయింది. చంద్రమ్మకు చుట్టూర చిమ్మిన చీకటి తొలగిపోయి నట్లయింది. భర్త రెక్కల కష్టం తొలిగిపోతుందని భావించింది. పిల్లలకు చదువులు చెప్పించవచ్చు అనుకున్నది.

**ప్రశ్నలు :**

2) సైన్యంలో చేరిపోతానని చెప్పింది ఎవరు ?

3) సైన్యంలో చేరడం వలన ఎటువంటి అవకాశం లభిస్తుంది ?

4) చంద్రమ్మ ఎందుకు ఆనందపడింది ?

5) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఇ) క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4**

పూర్వకాలం సమాచారాన్ని పావురాల వంటి పక్షుల ద్వారా ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి పంపేవారు. తరవాతి కాలంలో దూతలు, వార్తాహరుల ద్వారా సమాచారాన్ని పంపేవారు. వీరు గుర్రాలపైన గానీ, కాలినడకన గాని వెళ్లి సమాచారం అందించేవారు. ఆ తరవాతి కాలంలో తంతితపాలా శాఖ ద్వారా ఉత్తరాలు, టెలిగ్రాముల ద్వారా సమాచారం ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి చేరేది. ఆధునిక కాలంలో సమాచార పంపిణీకి టెలిఫోన్‌లను, సెలఫోన్‌లను వినియోగిస్తున్నారు. కంప్యూటర్‌లలో ఇంటర్‌నెట్ ద్వారా క్షణాల్లో సమాచారాన్ని తెచ్చుకొంటున్నాం, పంపుతున్నాం. ఈ-మెయిల్, ఫ్యాక్స్ వంటివి వాడుతున్నాం. అంతే కాకుండా మన అభిప్రాయాలను, భావాలను ఎవరికైనా తెలపడానికి బ్లాగులు, ట్విట్టర్లు, ఫేస్‌బుక్‌లనే విధానాలు ఇంటర్‌నెట్ ద్వారా ఉపయోగిస్తున్నాం.

**ప్రశ్నలు :**

6) పూర్వకాలం సమాచారాన్ని వేటిద్వారా పంపేవారు ?

7) ఉత్తరాలు, టెలిగ్రాములు ఏ శాఖ ఉపయోగించేది ?

8) నేటికాలంలో మన అభిప్రాయాలను, భావాలను తెలపడానికి ఏవి ఉపయోగపడుతున్నాయి ?

9) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ) ఈ క్రింది పరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4**

తెలుగు పలుకులు తేనె లొలికెను తిక్కనార్యుని కవితలోనా
రాలు కరిగే త్యాగరాయని రాగసుధలో మునిగి తెనుగూ
సొంపు గూర్చెను తెలుగు తల్లికి హంపి నగరపు శిల్పసంపద
భరత నాట్యపు భంగిమల్లో పల్లవించెను తెలుగు పరువము

ప్రశ్నలు :

10) ఎవరి కవిత్వంలో తెలుగుదనము తేనెలొలికింది ?

11) తెలుగు తల్లికి సొంపుగూర్చిన శిల్ప సంపద ఏది ?

12) తెలుగు పరువము ఏ భంగిమల్లో పల్లవించింది ?

13) పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఉ) క్రింది అపరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4**

దేశమనియెడి దొడ్డవృక్షం
ప్రేమలను పూలెత్తవలెనోయ్
నరుల చెమటను తడిసి మూలం
ధనం పంటలు పండవలెనోయ్

ఆకులందున అణగిమణగీ
కవిత కోయిల పలుక వలెనోయ్
పలుకులను విని దేశమందభి
మానములు మొలకెత్తవలెనోయ్

ప్రశ్నలు :

14) దేశమనే చెట్టుకు ఎటువంటి పూలు పూయాలి ?

15) ధనం పంటలు ఎలా పండుతాయి ?

16) దేశమందు అభిమానములు ఎప్పుడు మొలకెత్తుతాయి ?

17) పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

www.apbadi.net

[ Turn Over

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత : (36 మార్కులు)

అ) క్రింది లఘు ప్రశ్నలకు 4 లేక 5 వాక్యాలలో సమాధానాలు రాయండి. 2 × 2 = 4

18. 'సందేశం' పాఠ్యభాగ కవి గురించి రాయండి.

19. "కథానిక" ప్రక్రియ గురించి రాయండి.

ఆ) క్రింది వ్యాసరూప ప్రశ్నలకు 8 లేక 10 వాక్యాలలో జవాబులు రాయండి. 4 × 8 = 32

20) 'పాడరా ఓ తెలుగువాడా !" అంటూ కొండేపూడి లక్ష్మీనారాయణ కవి ఆంధ్రవైభవాన్ని వర్ణించిన విధం మీ సొంతమాటల్లో రాయండి.

(లేదా)

కష్టజీవుల గురించి జాషువా కవి పడిన ఆవేదనను పాఠ్యభాగం ఆధారంగా సమర్థిస్తూ రాయండి.

21) 'వీర' తన కుటుంబానికి, దేశానికి చేసిన సేవలను గురించి రాయండి.

(లేదా)

'నాయాత్ర' పాఠ్యభాగంలో మీకు నచ్చిన దర్శనీయ స్థలాన్ని గురించి వివరించండి.

22) సంఘ సంస్కర్త వీరబ్రహ్మంగారి గురించి రాయండి.

(లేదా)

తొలిముస్లిం ఉపాధ్యాయురాలిగా ఫాతిమాషేక్ చేసిన సేవల గురించి రాయండి.

23) యాత్రల వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేస్తూ మీ మిత్రునికి / మిత్రురాలికి లేఖ రాయండి.

(లేదా)

ఇదే ఇదే మా ఊరు ఇదే పల్లెటూరు
ఏటి చెంత మా ఊరు పాడిపంటలతేరు
అందరు మెచ్చు మా ఊరు అందముగపారే ఏరు
ముచ్చటైన మా ఊరు .......................
ఈ విధంగా మీ గ్రామాన్ని వర్ణిస్తూ కవిత రాయండి.

# GN - 13 (B)

## సంగ్రహణాత్మక మదింపు - 1 - 2022 - 2023
## ప్రథమ భాష - తెలుగు
## పార్టు - బి

తరగతి : 8 ] (గరిష్ఠమార్కులు: 20) [ సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ................................................................ క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

### III. భాషాంశాలు : (20 మార్కులు)

గీత గీసిన పదాలకు సరైన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి. 20 x 1 = 20

www.apbadi.net

24. కాలం <u>కనకం</u> కంటే విలువైనది (అర్థం గుర్తించండి) [ ]

ఎ) ముత్యం బి) వర్షం

సి) కంచు డి) బంగారం

25. కష్టజీవి తనకు <u>చిక్కిన</u> కాసుతో తృప్తిపడతాడు (అర్థం గుర్తించండి) [ ]

ఎ) దొరికిన బి) ధనం

సి) లేని డి) అధికమైన

26. అలసట వలన <u>మేను</u> విశ్రాంతి కోరుతుంది (పర్యాయపదాలు గుర్తించండి) [ ]

ఎ) ఆకాశం, నింగి బి) భూమి, నేల

సి) శరీరం, తనువు డి) కన్ను, నయనం

[ Turn Over

27. మంచి <u>చిత్తం</u> గలవారికి సమాజంలో గౌరవం లభిస్తుంది.
(పర్యాయపదాలు గుర్తించండి) [ ]

ఎ) మనస్సు, హృదయం
బి) ఆలోచన, ఆవేదన
సి) చిత్తం, పత్రం
డి) గతం, చైత్రం

28. నాకు చదువంటే చాలా <u>ఇష్టం</u> (వ్యతిరేకార్థక పదం గుర్తించండి) [ ]

ఎ) అభిరుచి
అ) అభీష్టం
సి) చేదు
డి) అయిష్టం

29. మంచి <u>మిత్రుడు</u> గొప్ప పుస్తకం వంటివాడు (నానార్థ పదాలు గుర్తించండి) [ ]

ఎ) ఆప్తుడు, పగవాడు
బి) స్నేహితుడు, సూర్యుడు
సి) నేర్పు, మార్గం
డి) ప్రభువు, ఇంద్రుడు

30. భారతదేశంలో <u>వ్యవసాయం</u> ప్రధానవృత్తి (నానార్థ పదాలు గుర్తించండి) [ ]

ఎ) కృషి, ప్రయత్నం
బి) ప్రయత్నం, కృత్రిమం
సి) వ్యయం, లాభం
డి) పొలం, హలం

31. మన మాతృ<u>భాష</u> మధురమైనది (వికృతి గుర్తించండి) [ ]

ఎ) ఘోష
బి) భావం
సి) బాస
డి) బాసికం

GSRINFO - www.gsrmaths.in

32. పిల్లలకు పోషకాలతో కూడిన <u>ఓగిరం</u> ఇవ్వాలి (ప్రకృతి గుర్తించండి) [ ]

ఎ) ఆశ్చర్యం
బి) గౌరవం
సి) బొంగరం
డి) ఆహారం

33. తాబేలు జింకతో <u>మనమిక్కడ</u> ఉండటం మంచిది కాదన్నది
(విడదీసిన పదం గుర్తించండి) [ ]

ఎ) మనము + ఇక్కడ
బి) మనము + కడ
సి) మనమి + క్కడ
డి) మన + మిక్కడ

34. క్రమశిక్షణ <u>విద్యార్థికి</u> ఉండవలసిన గొప్ప లక్షణం (సంధినామం గుర్తించండి) [ ]

ఎ) గుణసంధి
బి) సవర్ణదీర్ఘ సంధి
సి) అత్వ సంధి
డి) ఉత్వ సంధి

[ Contd... 3rd

35. విద్య మనకు <u>ఉన్నత వ్యక్తిత్వం</u> ఇస్తుంది. (విగ్రహవాక్యం గుర్తించండి) [ ]

ఎ) ఉన్నతమైన వ్యక్తిత్వం
బి) ఉన్నతం యొక్క వ్యక్తిత్వం
సి) ఉన్నతం వంటి వ్యక్తిత్వం
డి) ఉన్నతమైనది, వ్యక్తిత్వమైనది

36. <u>తల్లిదండ్రులు</u> మనకు ప్రత్యక్షదైవాలు (సమాసనామం గుర్తించండి) [ ]

ఎ) ద్విగుసమాసం
బి) బహువ్రీహి
సి) ద్వంద్వ సమాసం
డి) షష్ఠీతత్పురుష

37. బుద్ధుడు ధర్మాన్ని బోధించాడు (కర్మణి వాక్యం గుర్తించండి) [ ]

ఎ) ధర్మాన్ని బుద్ధుడు బోధించాడు
బి) బోధించాడు బుద్ధుడు ధర్మాన్ని
సి) ధర్మబోధన బుద్ధుడిదే
డి) బుద్ధుడిచేత ధర్మం బోధించబడింది

38. <u>సుమతీ</u> శతకకర్త బద్దెన (గణాన్ని గుర్తించండి) [ ]

ఎ) రగణం బి) సగణం సి) భగణం డి) మగణం

GSRINFO - www.gsrmaths.in

39. నీ మాటలు అమృతం వలె సంతోషాన్నిస్తున్నాయి (అలంకారం గుర్తించండి) [ ]

ఎ) ఉపమ బి) ఉత్ప్రేక్ష సి) శ్లేష డి) అతిశయోక్తి

40. రజియా అన్నం <u>తిని</u> బడికి వెళ్లింది (ఏ వాక్యమో గుర్తించండి) [ ]

ఎ) సంయుక్త వాక్యం బి) సంశ్లిష్ట వాక్యం
సి) చేదర్థకం
డి) ప్రశ్నార్థకం

41. తాజ్‌మహల్ సుందరమైనది, విశాలమైనది (ఏ వాక్యమో గుర్తించండి) [ ]

ఎ) సంశ్లిష్ట వాక్యం
బి) ప్రేరణార్థకం
సి) సంయుక్త వాక్యం
డి) క్త్వార్థకం

42. తర్ఫీదు : (సొంత వాక్యం రాయండి)

______________________________

43. ఛత్రం : (సొంత వాక్యం రాయండి)

______________________________